# విజ్ఞాన్స్‌లో ఏఎఫ్ఎస్టీఐ గుంటూరు చాప్టర్ ప్రారంభం

చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో ఏఎఫ్ఎస్టీఐ ( అసోసియేషన్ ఆఫ్ ఫుడ్ సైంటిస్ట్స్ అండ్ టెక్నాలజిస్ట్స ఇండియా ) గుంటూరు చాప్టర్‌ను శనివారం అట్టహాసంగా ప్రారంభించారు. విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ అండ్ ఫుడ్ టెక్నాలజీ విభాగంలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫుడ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో ‘‘ గ్రీన్ కోటింగ్ : ఇన్వెస్టింగ్ ఇన్ ద ఫ్యూచర్ ఆఫ్ ఫుడ్ సిస్టమ్ ₹ అనే అంశంపై వర్క్‌పాప్‌ను నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఎఫ్ఎస్టీఐ వైస్ ప్రెసిడెంట్, హైదరాబాద్‌లోని సీఎస్ఐఆర్– సీఎఫ్‌టీఆర్ఐ ఆర్‌సీ సీనియర్ ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ టీ.జ్యోతిర్మయి, ఏఎఫ్ఎస్టీఐ మాజీ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ పీ.రామక్రిష్ణ, మహారాష్ట్రలోని విట్టల్‌గంగా ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కో.లిమిటెడ్ ఫౌండర్, చైర్మన్ ధనరాజ్ షిండే, యూఎస్, యూరోప్ ఆర్‌పీజీ గ్రూప్ కోఫౌండర్ కపిల్ భర్తిలు హాజరయ్యారు. ఏఎఫ్ఎస్టీఐ గుంటూరు చాప్టర్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏఎఫ్ఎస్టీఐ వైస్ ప్రెసిడెంట్, హైదరాబాద్‌లోని సీఎస్ఐఆర్– సీఎఫ్‌టీఆర్ఐ ఆర్‌సీ సీనియర్ ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ టీ.జ్యోతిర్మయి మాట్లాడుతూ ఏఎఫ్ఎస్టీఐ అనేది ప్రపంచంలోనే అతిపెద్ద ప్రొఫెషనల్, ఎడ్యుకేషనల్ ఆర్గనైజేషన్ అని తెలియజేసారు. ప్రపంచ వ్యాప్తంగా ఇప్పటికే 46 చాప్టర్లు, 4500 మంది సభ్యులు ఉన్నారని, అందులో భాగంగానే ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరులో నేడు రెండో ఏఎఫ్ఎస్టీఐ చాప్టర్‌ను ప్రారంభించామన్నారు. మానవాళికి నాణ్యమైన ఆహారాన్ని అందించటమే ఏఎఫ్ఎస్టీఐ ముఖ్య ఉద్దేశ్యమన్నారు. వర్క్‌షాప్ కార్యక్రమానికి యూనివర్సిటీ పరిసర ప్రాంతాల్లోని రైతులు కూడా హాజరయ్యారు. వారికి రైతులు పండించిన పంటలను సహజ పద్ధతుల్లో ఎలా నిల్వ ఉంచుకోవచ్చో తెలియజేసారు. కార్యక్రమంలో ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.